## నిఖార్సైన వామపక్ష నేత పుసులూరి



మెయిన్‌లో


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 10 అక్టోబరు, 2025 | పేజీలు : 06


## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



4లో

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

### రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా ఇళ్ల నిర్మాణాలు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని.. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా మంజూరు చేసిన దాదాపు 90 శాతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా మనందరం సమష్టిగా కలిసి పనిచేద్దామన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ఐదుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంలో 90 శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, ఇప్పుడు అలా కాదన్నారు. ఎదుటి వారు తప్పు చేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పనిచేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి మనకు తోచిన విధంగా సాయం చేద్దామన్నారు. వచ్చే మూడేళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఎక్కడా.. ఎవరికీ ఒక్క నయా పైసా ఇవ్వొద్దన్నారు.



గత బీఆర్ఎస్ పదేళ్లలో దోచుకున్న సొమ్మంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాణి అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్లీ తెర మీదకు వస్తుందన్నారు. మా నాయకుడు రేవంత్‌రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరూ క్షమించరన్నారు. ప్రజలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి ఫ్యాక్స్ ఛైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, దేవరకొండ అనిల్‌కుమార్‌తోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పోషణలోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాగణపురం మండలం బుర్రకాయలగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు పూల బొకే అందించి ఆమెకు స్వాగతం పలికారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, మీ పేరేంటి... నాకోసం ఎదురు చూస్తున్నారా..? అంటూ వారిని పలకరించారు. తరువాత ఆమె పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 140 మంది చిన్నారులు పోషణలోపంతో బాధపడుతున్నారని, వారికి తగిన వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పోషకాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న బాలామృతం గురించి, అలాగే కిశోర బాలికలకు పంపిణీ చేస్తున్న పల్లి, మిల్లెట్ చిక్కీలువివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 8,550 మంది కిశోర బాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నామని అధికారుల నుండి సమాచారం అందుకున్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ బావుందని సిబ్బందిని అభినందించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పోషణ మాసంలో భాగంగా సీమంతాలు చేసి ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ సుఖ ప్రసవాలతో పాటు ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని సూచించారు. అంతకు ముందు రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి వ్యాధులకు సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలకు ఆశా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు విచ్చేసిన ప్రభరి అధికారి పౌసమి బసుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సిపిఓ బాబురావు, ఉప వైద్యాధికారి డా॥ శ్రీదేవి, డా॥ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ:** శాస్త్ర సాంకేతిక విద్యను అందించేందుకు ములుగు రోడ్డు లో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి )లలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో నెలకొల్పిన హనుమకొండ, కాజీపేట, వరంగల్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీలలో కోర్సులకు అనుగుణంగా మిషనరీ, టూల్స్ తరువాయి 3లో

# బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### డిహెచ్‌పిఎస్ జాతీయ సమితి సభ్యురాలు పొనగంటి లావణ్య




**ప్రజాపక్షం/భూపాలపల్లి** :దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు (సిజెఐ) ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయి పై దాడి అంటే రాజ్యాంగంపై దాడి చేయడమేనని డిహెచ్‌పిఎస్ జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య ఆరోపించారు. సుప్రీంకోర్టు న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో (డీహెచ్‌పిఎస్) దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ఈ వైఖరి న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం. జస్టిస్ గావాయి ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడే విధంగా తీర్పులిచ్చారు. ఆయనపై జరుగుతున్న ఈ దాడులు దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం కొరకే. న్యాయవ్యవస్థను రాజకీయ ఒత్తిడిలకు గురి చేయించే కుట్రగా మేము భావిస్తున్నామన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వెన కాల ఉన్న లాయర్లందరూ జస్టిస్ గవాయి ఎడల ఈ వైఖరి కలిగి ఉన్నరనటానికి ఈ దాడి నిదర్శనం అన్నారు. జస్టిస్ గావాయి పై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది కాదన్నారు. ఇది ముందస్తుగా రూపొందించిన కథనం ప్రకారం ఆర్‌ఎస్‌ఎస్ ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులు అన్నారు. ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను , మతోన్మాదాలను నింపుతున్న ఆర్‌ఎస్‌ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఘటనపైదేశంలోని ప్రతి ఒక్క పౌరులు దీనిని తీవ్రంగా ఖండించాలని కోరారు. వారికి కఠిన శిక్షలు పడే వరకుప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు పెద్దమామల సంధ్య, దొంతుల రవీందర్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో శిక్షణ

### ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :వోల్వో డంప్ ట్రక్కు ఆపరేటర్ కోసం పదవ తరగతి ఉత్తీర్ణులై, కనీసం మూడు సంవత్స రాల,అనుభవం కలిగివున్న హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి నిరుద్యోగ యువకులైన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు, భూనిర్వాసితుల కోసం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. దీనికి ముడునెలలకు ఒక బ్యాచ్ కు 60 మంది చొప్పున ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువకులు పదవ తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన సంవత్సరం, మెరిట్ పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, వయస్సు మినహాయింపు ఉంటుందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి ఎటువంటి స్టైఫండ్ కానీ భృతి కానీ ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తిగా వారి సొంత పూచికత్తు మీద ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. ఈ దరఖాస్తులను అక్టోబర్ 20 లోపు సంబంధిత భూపాలపల్లి సింగరేణి ఎంవీటీసీ (మైన్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్) లో అందజేయాలని తెలిపారు.

## కాంతమ్మకు నివాళులర్పించిన రవీందర్ రావు



**ప్రజాపక్షం/ఖానాపూర్** : నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపిపి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు హన్మకొండలోని ఎంఎల్‌ఏ నివాసంలో దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంఎల్‌ఏ మాధవరెడ్డి, అతని సోదరులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బూర సుమన్ గౌడ్, రాజేశ్వర్‌రావు, మల్లేష్, కిషన్, కిరణ్, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దు

### ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్




**ప్రజాపక్షం/నల్లబెల్లి:** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకించాలని ఐఎఫ్‌టియూ వరంగల్ జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ కోరారు. గురువారం నల్లబెల్లి మండలంలోని నారక్కపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రదీప్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియూ జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధిని కల్పించేది భవన నిర్మాణ రంగం మాత్రమేనని ఉపాధిని కల్పించే దానిలో ఇది రెండవ స్థానాన్ని కలిగి ఉన్నదన్నారు. రెండు దశాబ్దాల కాలంలో అభివృద్ధి దశలో ఈ రంగం దూసుకెళుతున్నదని నిర్మాణ రంగంలో ప్రమాదకరంగా పనులు ఉండడంతో కార్మికుల జీవితాలకు భద్రత లేకపోవడంతో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. దీనితో వారి కుటుంబాలు దీనస్థితికి నెట్టబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన కార్యక్రమాల్లో కార్మిక వర్గం విస్తృతంగా పాల్గొనాలని తమ హక్కులపై నిరంతరం శ్రమించాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెరుగు మల్లయ్య, చెన్నమల మొగిలి, పెసరి కుమారస్వామి, కోదూరి రాజు, కుసుంబ రవీందర్, కావటి శ్రీను, కృష్ణం రాజు, కొమ్మాలు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్** :తెలంగాణ ప్రజాఫ్రంట్ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనగాం కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విచ్చేసినటువంటి భారత్ బచావో రాష్ట్ర బాధ్యుడు డాక్టర్ ఎం వెంగళరెడ్డి, రామ్ బ్రహ్మం, టిపిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బి రమాదేవి, న్యూ డెమోక్రసీ నుంచి గంగుల దయాకర్, పిడిఎం నుంచి క్రాంతి, పౌర హక్కుల సంఘం నుండి ప్రవీణ్, మాట్లాడుతూ ప్రాంతేతరుడు దోపిడి చేస్తే ప్రాంతం దాటేదాక పారదోలుదాం ప్రాంతీయుడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతర పెడుదాం అన్న స్ఫూర్తితో పుట్టి పెరిగిన తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమం పాలకుల మెడలు వంచి విజయం సాధించిందని,అశేష ప్రజలు విద్యార్థుల పోరాటం త్యాగాల వల్ల ఏర్పడ్డ రాష్ట్రం తెలంగాణ ద్రోహుల వశమైపోతున్నదని అన్నారు.బంగారు తెలంగాణ పేరుతో మాయలు, యాగాలు, బుకాయింపులు, దౌర్జన్యాల తెలంగాణగా రూపొందుతున్న స్థితిని చూస్తున్నామని అన్నారు. పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల సంపన్న వర్గం మినహా ఏ వర్గం ప్రజలు తమ హక్కులను, ఆకాంక్షలను సాధించుకోలేకపోయాయని, ఉద్యమకాలంలో కాపలా కుక్కలాగ ఉంటానాని నమ్మించి ఓట్లు దండుకుంటున్న టీ ఆర్.యస్ ను ఓటర్లు గెలిపించారని,39 శాతం ఓట్లలో అధికారంలోకి వచ్చిన పార్టీ గద్దెనెక్కిన మొదటి రోజు నుండి అసెంబ్లీ రద్దు చేసే దాక ఏనాడు ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించే వనితీరు ప్రదర్శించలేదన్నారు. పాల్గొన్న వాళ్ల దొమ్మాటి ప్రవీణ్ కుమార్, ఓం బ్రహ్మం, యాకరా సోమన్న, సదానందం, వెంకన్న, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

## అవమానాలు భరించలేకే కాంగ్రెస్‌ను వీడా

### పొన్నాల లక్ష్మయ్య

**ప్రజాపక్షం / జనగామ:** అవమానాలు భరించలేకే కాంగ్రెస్ పార్టీని వీడానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. అత్యంత తక్కువ సమయంలో ప్రజా ధరణ కోల్పోయిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. జనగామ జిల్లా సాధన పోరాటం సందర్భంగా నమోదైన కేసులో గురువారం జిల్లా కోర్టుకు పొన్నాల హాజరయ్యారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పొన్నాల మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజాదరణ కోల్పోయిందన్నారు. హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు విస్కుంటున్నారని, దీని పర్యావసానంగా జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవబోతుందన్నారు. సెటిలర్స్ సైతం బిఆర్ఎస్‌కు ఓటు వేయనున్నారన్నారు. కాంగ్రెస్ బిసి బిల్లు పెట్టినంత మాత్రాన బిసిలు అంతా నమ్ముతారని భావించడం హాస్యాస్పదమన్నారు. బిసి బిల్లులో గతంలో కాంగ్రెస్ నుండి బయటకు వెళ్లిన బిసిలు అంతా తిరిగి వస్తారని భావిస్తుందన్నారు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారానికి తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో జనగామ మున్సిపల్ మాజీ ఛైర్మన్ గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల ఎబెల్, పట్టణ మాజీ అధ్యక్షులు బండ యాదగిరిరెడ్డి, బాల్నె సిద్ది లింగం, తాళ్ల సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిఒ 9పై హైకోర్టు స్టే ఇవ్వడం బిసిలకు తీరని అన్యాయం

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 పై రెండవ రోజు హైకోర్టులో వాడిగా వేడిగా వాదోపవాదాలు జరిగిన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం అత్యంత బాధాకరమని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటి పాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం, ఆరు వారాలపాటు కౌంటర్ల దాఖలుకు గడువు ఇవ్వడం కాలయాపనచేయడం ఎందుకని ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం కల్పించడంలో విఫలమైందన్నారు. న్యాయ వ్యవస్థలో మార్పు రావలసిన అవసరం ఉందన్నారు. బిసిలకు తరతరాలుగా అన్యాయం జరుగుతూనే ఉన్నదని, సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయం కోసం జనాభాలో మేమెంతో మాకంతా నినాదంతో ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం బిసిలకు రిజర్వేషన్ ఇస్తూ శాసనసభలో బిల్లులు ఆమోదించి గవర్నర్ కు పంపించి ఆరు మాసాలు దాటిన స్పందించకపోవడం బిజెపినే కారణమన్నారు. బిసి ప్రధానమంత్రిని అని చెప్పుకునే నరేంద్ర మోదీ నిజ స్వరూపం బయటపడిందన్నారు. రాష్ట్రంలోని అన్ని బిసి సంఘాలు సమైక్యంగా రిజర్వేషన్లు సాధించేదాకా బిసి లకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేదాకా పోరాటాలను ఉధృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ 22 నెలల పాలనలో బాకీ కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో అన్ని స్థానాలలో గెలవడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలబడి పోరాడుతాం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సోమన్న, మండల కార్యదర్శి సారయ్య, నాయకులు సోమసత్యం, నాగయ్య, ఇంద్రారెడ్డి, సంపత్, శ్రీలత, మల్లేష్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం



**ప్రజాపక్షం/ తొర్రూరు :** సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం వంటిదని తహసీల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక పాలన అందించడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశమని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతీ శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నర్సయ్య, ఆర్ఐ నజీముద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు నియంత్రణ కార్యక్రమంపై అవగాహన

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**




**ప్రజాపక్షం/ వరంగల్ :** దూమపానం సేవిస్తే కాన్సర్ వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు సంభవిస్తాయని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. వరంగల్ పట్టణంలోని దేశాయిపేటలో సికెంఎ డిగ్రీ కళాశాలలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమ ఉద్దేశ్యము ప్రజలలో పొగాకు ఉత్పత్తుల వలన సంభవించే సమస్యల పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమము దేశం, రాష్ట్రం, జిల్లా లెవల్ లో నే కాకుండా ప్రతి గ్రామస్థాయిలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ధూమపానం మానివేయడానికి ఇష్టపడని వినియోగదారులకు సరైన సలహాలు ఇవ్వడం ఈ ప్రోగ్రాం ఉద్దేశ్యమన్నారు. ధూమపానము తీసుకోవడం వలన వారికి వ్యక్తిగత అనారోగ్య సమస్యలు, వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు సంభవిస్తాయని, గుండె సంబంధిత వ్యాధులు వస్తాయన్నారు. ధూమపానము తీసుకోవడం వలన పక్క వారికి కూడా అపాయము కలుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఇబ్బందితోపాటు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్, వివిధ లైన్ డిపార్ట్మెంట్లు సమనవయంతో పనిచేసి ప్రజలలో అవగాహన కల్పించి ధూమపారాన్ని నిరోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, ఎన్సిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సతీష్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్‌టిపిసి సూపర్వైజర్స్ సోమేశ్వర్, ప్రకాష్ రెడ్డి, సిసి నాగరాజు, సిఓ కుర్నేలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజం నిర్మించడమే ధ్యేయం



**ప్రజాపక్షం / జనగామ:** పొగాకు రహిత సమాజాన్ని నిర్మాణం చేయడమే మన ధ్యేయమని జనగామ డిఎంఎచ్ఓ మల్లికార్జున్‌రావు అన్నారు. గురువారం పొగాకు రహిత ప్రచారంలో భాగంగా జరిగిన ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ పొగాకు పదార్థాల వినియోగం వలన క్యానర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరు పొగాకు పదార్థాలకు నో చెప్పాలని ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పొగాకు వదలాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి క్లినిక్ వైద్యాధికారి డాక్టర్ కీర్తన, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిసొచ్చే శక్తులతో బలమున్న స్థానాలలో బరిలో ఉంటాం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఎంకు బలం ఉన్న స్థానాలలో మాతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోటీ చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని సాగరం గ్రామంలో సీపీఎం గ్రామశాఖ సమావేశం నల్లబెట్ల కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై సోమయ్య మాట్లాడుతూ ఈనాడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండేది కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా మాత్రమే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్న పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు యాకయ్య, కొమురయ్య, రమేష్, యాకన్న, రవి, సాయిలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ**



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** విద్యార్థులు పదవ తరగతి లో అత్యుతమ ఫలితాలు సాధించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కెజివిబి పాఠశాల, కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ల్యాబర్తి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల సమార్థ్యాలను పెంపొందించే విధంగా ప్రత్యేక క్లాసులు, ఐఎఫ్బి ప్యానెల్ ద్వారా ఆన్లైన్ పాఠాలు బోదించాలని ఉపాద్యయులుకు సూచించారు. బావితరల భవిషత్ విద్యార్థుల చేతులోనే ఉందని ,కష్టపడి చదివి ఉన్నత లక్ష్యంచేరు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీల లాగే, కాంగ్రెస్ 42శాతం బిసి రిజర్వేషన్ల డ్రామా

**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**ప్రజాపక్షం/ నర్సంపేట:** ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42శాతం బిసి రిజర్వేషన్ల డ్రామా చేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బిసి రిజర్వేషన్ల కోసం పాటు పడిందా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులతో డిల్లీ వేదికగా కోట్లాట పెట్టాలన్నారు. కలిసి రావడానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బిసిలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22నెలలుగా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారే తప్పా, బిసిలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి, తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని విమర్శించారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని, ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ బిసిల కోసంగొంతెత్తుతుందని,ఢిల్లీనినిలదీస్తుందన్నారు.

# అసత్య ప్రచారాలతో అధికారంలోకి కాంగ్రెస్

**కాంగ్రెస్ బాకి కార్డులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

**ప్రజాపక్షం/గూడూరు:** అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆరోపించారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ బాకి కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు. యన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చుకపోవడం సిగ్గుచేటని ప్రజలకు కాంగ్రెస్ బాకి కార్డులు పంపిణి చేసి ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకలకు తగ్గిన బుద్ది చూపించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ కు ఎదురు లేదని నిరూపించాలని అన్నారు.ఈకార్యక్రమంలో గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకలు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ జడ్పిటిసి మహ్మద్ ఖాసీం నాయకలు పాల్గోన్నారు.

# ఏటూరు ఎంపిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలంలో మొత్తం ఐదు ఎంపిటిసి స్థానాలు ఉండగా గ్రామాల వారిగా రాజన్నపేట, గుర్రేవుల, బుట్టాయిగూడెం, ముప్పనపల్లి, ఏటూరు ఎంపిటిసి స్థానాలకు గాను నామినేషన్‌ల స్వీకరణ గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయగా ఒక్క ఏటూరు ఎంపిటిసి స్థానానికి మాత్రమే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మపురి స్పందన గురువారం నామినేషన్ వేసినట్లు స్థానిక ఎంపిడిఓ అనిత తెలిపారు.

## పొగాకు రహిత సమాజం నిర్మించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పొగాకు రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డీఎంహెచ్‌వో మల్లిఖార్జున రావు అన్నారు. గురువారం డీఎంహెచ్‌వో స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఎన్‌సీడీ క్లినిక్‌ను సందర్శించి, సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పొగాకు రహిత యువత ప్రచారం అవగాహన కార్యక్రమ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పదార్థాల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని కావున ప్రతి ఒక్కరు పొగాకు పదార్థాలకు నో చెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కీర్తన, నర్సింగ్ కాలేజి విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన నెక్కొండ కాంగ్రెస్ నాయకులు



**ప్రజా పక్షం/నెక్కొండ:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల మృతిచెందిన విషయం అందరికీ తెలిసిందే. కాగా నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు దొంతి కాంతమ్మ చిత్రపటం నివాళులర్పించి ఎమ్మెల్యే దొంతిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రావుల హరీష్‌రెడిడ, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్‌నాయక్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రామాలయం కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కర్ర చెన్నారెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మహ్మద్ ఖలీల్, రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్‌రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, చల్లా పాపిరెడ్డి, మేర్గు విజయ్, మెట్టు నర్సింహారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, మహ్మద్ అఫ్జల్, గంధం సుధాకర్, బొల్లెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై శిక్షణ



**ప్రజాపక్షం/ కమలాపూర్:** అక్టోబర్ 12 నుండి ప్రారంభం అయ్యే పల్స్ పోలియో కార్యక్రమం యొక్క కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు, హెల్త్ ఎక్స్టేషన్ ఆఫీసర్,హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌యంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్స్ మొదలైన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పల్స్ పోలియో బూత్ స్థాయిలో 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు నోటిలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కలు వేసుకొనని వారికి సోమ, మంగళవారాలు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలని అన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని అందుబాటులో ఉండాలని అన్నారు. అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం చేయకుండా వారం పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఏటిసి విద్యార్థులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వనరులు సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు, హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ/ ఏటీసీ ప్రిన్సిపల్ జి.సక్రు, కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వరంగల్ ఇన్చార్జి ఓంకార్, టీజీఐఐసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి, జెడ్‌పిటిసి నామినేషన్ల ఏర్పాట్ల పరిశీలన



పజాపక్షం/గణపురం:గణపురం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిటిసి, జెడ్పిటిసిఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు జి.ఫణీంద రెడ్డి ఐఏఎస్ పరిశీలించారు. మండల ప్రజా పరిషత్ కారార్యాలయంలో ఎంపిటిసి, జెడ్‌పిటిసి స్థానాల కోసం ఏర్పాటుచేసిన నామినేషన్ల సెంటర్లను పరిశీలించారు. హెల్ప్ లైన్ 10 ఎంపిటిసి స్థానాలకు నాలుగు సెంటర్లు, జెడ్‌పిటిసి స్థానానికి ఒక్క సెంటర్, ఏర్పాటు చేయగా ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా పరిశీలించారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల అధికారులు ఎన్నికల సహా య అధికారి, ఎన్నిక ల రిటర్నింగ్ ఆఫీసర్లు చూసుకోవాలన్నారు.

## బిసి రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి, బిఆర్‌ఎస్‌ల కుట్ర

**ప్రజాపక్షం/పాలకుర్తి:** బిసి రిజర్వేషన్లు అమలుకు బిజెపి, బిఆర్ఎస్‌లు కుట్ర పన్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారం అంశంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. రాజ్యాంగం ప్రకారం బిసిలకు ఎంత వాటా ఇవ్వాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించారన్నారు. అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, కుమార్, మదార్, నాగయ్య, ఐలేష్, ఆదినారాయణ, శ్రీనివాస్, భాస్కర్, సోమేశ్వర్, కృష్ణమూర్తి, సలీం, రమేష్, వీఆర్ఎస్ ఫౌండేషన్ అధినేత మొలుగూరి యాకయ్య, మోకు దిబ్బ రాష్ట్ర కార్యదర్శి రమేష్, ఉప్పలయ్య, వెంకన్న, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో ప్రజలు బిఆర్‌ఎస్‌కు పట్టం కడతారు:పల్లా

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** స్థానిక ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నీర్మాల గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకుబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేయగా సుందర్ రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. బోగస్ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ పనితీరును ప్రజలకు గుర్తు చేస్తూ బంగారు తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న ఈ సీఎంకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/ హత్నూర :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వార్డులను మెడికల్ స్టోర్‌రూమ్ లో మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అనేక రకాల సౌకర్యాలను కల్పించిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాదులు వ్యాప్తి చెందకుండా వ్యాదుల వ్యాప్తిని నియంత్రించడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసరంగా అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ, సంబందిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నామినేషన్ల పరిశీలన



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో గురువారం గణపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కు శ్రీకారం చుట్టారు. మొదటి విడత ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు మొదటిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖాలు కాలేదు. ఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లను డిప్యూటీ ఎలక్షన్స్ అథారిటీ జిల్లా అధికారి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎంపీడీవో ఎల్ భాస్కర్. ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. మండలంలో పది ఎంపిటిసి ఒక్క జడ్పిటిసి, స్థానాలు ఉండగా పది ఎంపిటిసి, స్థానాలకు నలుగురు రిటర్నింగ్ ఎన్నికల అధికారులను ఏర్పాటు చేశారు. జడ్పిటిసి కి ఒక్క రిటర్నింగ్ అధికారిని నియమించారు. చెల్పూర్ గ్రామంలోని మూడు ఎంపిటిసి స్థానాలకు రిటర్నింగ్ అధికారిగా డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, గణపురం 1, గణపురం 2, కర్కపల్లి ఎంపీటీసీ స్థానాలకు రిటర్నింగ్ అధికారిగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య, బుద్ధారం, కొండాపురం, ఎంపిటిసి స్థానాలకు రిటర్నింగ్ అధికారిగా ఐబి.ఎఇ మహేందర్, బసవరాజు పల్లి, ధర్మరావు పేట ఎంపిటిసి స్థానాలకు రిటర్నింగ్ అధికారిగా ఐబిఎఇ సమ్మరావులను నియమించారు. జడ్పిటిసి స్థానానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఎ.కుమారస్వామిని ని యమించారు. ఎంపిటిసి,జెడ్‌పిటిసి స్థానాలకు ఒక్కొక్క కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటిరోజు ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా గణపురం ఎస్ఐ రేఖ అశోక్, భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి,బిఆర్‌ఎస్

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బిసిలకు 42శాతం రిజర్వేషన్లను బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిసి నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూబిసిరిజర్వేషన్ల కోసం సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందన్నారు. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సిఎం ఒంటరి పోరాటం చేశారన్నారు. రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని, తమ ప్రభుత్వ న్యాయ పోరాటం కొనసాగిస్తుందన్నారు. తప్పకుండా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాధించిపెడతామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇప్పటికైనా బిసిల ఆవేధనను అర్థం చేసుకోవాలని సూచించారు. బిసిలు ఎవరు కూడా అధైర్యపడొద్దన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్‌ఎస్‌లోకి చేరికలు



**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన కొలిపాక వెంకటేష్,స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామ చేయగా ఆయనతో పాటు పీచర గ్రామానికి చెందిన మహమ్మద్ హారీఫ్,జల్తారి రఘు,తదితరులు కూడా కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి గురువారం జనగామ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ డా,టి రాజయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి డా,టి రాజయ్య గులాభి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు,ఈసంధర్భంగా రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలమైన సంధర్భంగా కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని తెలిపారు,ఈకార్యక్రమంలో మాజీజడ్‌పిటీసి కీర్తి వెంకటేశ్వర్లు,మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మరిజె నర్సింగారావు,పిఎసిఎస్ డైరెక్టర్ మాచర్ల కనుక రాజు,మండలఅధికార ప్రథినిధి మారబోయిన రాజు గౌడ్,కొయ్యడ మహెందర్,గ్రామశాఖఅధ్యక్షుడు పోలు తిరుపతి,దేవరాజుల జంపయ్య,ఎర్రగొల్ల ఎల్లయ్య,సట్ల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వైష్ణవి ఎంపిక

**ప్రజాపక్షం/వరంగల్ కార్పొరేషన్:** మహబూబాబాద్‌లో శనివారం నుంచి జరిగే అండర్. 19 జూనియర్ కళాశాలల రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంటుకు ఏవీవీ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న వైష్ణవి ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ చందా విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ విజేందర్‌రెడ్డి, వైష్ణవిని సన్మానిస్తూ ప్రోత్సాహకంగా రూ. వెయ్యి అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ అనిత, సంజీవ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు, శ్రీధర్, శ్రీనివాస్, చండీశ్వర్, ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి విద్యార్థిని అభినందించారు.

## ఏనుమాముల మార్కెట్‌లో కొత్త పత్తి కొనుగోళ్లు ప్రారంభం



**ప్రజాపక్షం/వరంగల్ కార్పొరేషన్:** వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్‌లో కొత్త పత్తి కొనుగోళ్లు జెండా పాట ద్వారా ప్రారంభించారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన నరేశ్ తీసుకొచ్చిన 10 బస్తాల పత్తికి క్వింటాళుకు రూ. 7191 పలికింది. గురువారం మార్కెట్‌కు 3000కు పైగా బస్తాలు రాగా గరిష్ట ధర రూ. 7120 కనిష్ట ధర రూ. 5500 పలికిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కటకం పెంటయ్య, వీరారావు, సాగర్ల శ్రీనివాస్, మార్కెట్ గ్రేడ్. 2 కార్యదర్శులు రాము, అంజిత్ రావు, సహాయ కార్యదర్శి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## సాయిబాబా మందిరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ బాలసముద్రంలోని సాయిబాబా మందిరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం గురువారం నిర్వహించారు.వరంగల్‌లోని మల్లిఖార్జున లేజర్ ఐ స్కిన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 121 మందికి ఆసుపత్రి సిబ్బంది రాజు,ప్రవీణ్‌లు వివిద పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన పరిక్షల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్,మందిర సిబ్బంది సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు



**ప్రజాపక్షం/గణపురం:**పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు తెలిపారు. గురువారం గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు పూల బొకే అందించి ఆమెకు స్వాగతం పలికారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, మీ పేరేంటి... నాకోసం ఎదురు చూస్తున్నారా..? అంటూ వారిని పలకరించారు. పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 140 మంది చిన్నారులు పోషణలోపంతో బాధపడుతున్నారని, వారికి తగిన వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పోషకాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న బాలామృతం గురించి, అలాగే కిశోర బాలికలకు పంపిణీ చేస్తున్న పల్లి, మిల్లెట్ చిక్కీలువివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 8,550 మంది కిశోర బాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నామని అధికారుల నుండి సమాచారం అందుకున్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

## బొలెరో వాహనాన్ని ఢీ కొన్న డిసిఎం



**ప్రజాపక్షం/ కంది :**సంగారెడ్డి జిల్లా కంది ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా గురువారం తెల్లవారుజామున రెండు వాహనాలు ఢీ కొన్నాయి. టమాటా లోడుతో వెళ్తున్న బోలెరో వాహనాన్ని వెనకు నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీ కొటింది. ఈ ఘటనలో బీదర్‌కు చెందిన బొలెరో వాహన డ్రైవర్ మనోజ్ కు తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదం జరిగిన కొద్ది సేపటికి చుట్టుపక్కల ఉన్న అటుగా వెళ్తున్న కొందరు జనాలు రోడ్డుపై పడ్డ టమాటాలను అందిన కాడికి సంచుల్లో డబ్బాల్లో తీసుకెళ్లారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించండి



**ప్రజాపక్షం/రామాయంపేట:**ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు రాయిలాపూర్ గ్రామస్థులు గురువారం వినతిపత్రం అందజేశారు. సొసైటీ పరిధిలో ఉన్న స్థలం దాన్యం ఆరబోతకు సరిపోవడంలేదని విన్నవించారు. రోడ్లపైధాన్యం ఆరబోస్తే పోలీసుల నుండి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎల్లమ్మగుడి, హనుమాన్ గుడి ముందు గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 881లో కొనుగోలు కేంద్రం పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/పాపన్నపేట :**మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్ ఇటీవల ఇరుషాపుల గొడవలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్ రెడ్డి గురువారం నాగ్సన్ పల్లి గ్రామానికి చేరుకొని మృతుడి భార్య రేష్మా వారి పిల్లలను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. అండగా ఉంటామని భరోసాను కల్పించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు సోములు, సామెల్, మాధవ రెడ్డి, సాయి వర్ధన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం



**ప్రజాపక్షం/సదాశివపేట:**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం గురువారం నాడు సంఘం భవనంలో మాజీ అధ్యక్షుడు బోడపల్లి శంకరప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సంగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి చంద్రశేఖర్ జిల్లా జనరల్ సెక్రటరీ మురళీదర్ జిల్లా కోశాధికారి బసవేశ్వర్ ,ఆర్సిపూర్ జనరల్ సెక్రటరీ ఎన్నికల అధికారి సిహెచ్ రాములు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నిమ్మాయల మల్లేశం, జనరల్ సెక్రెటరీగా తక్కుదాస్ నెల్లి కోశాధికారిగా సి.విశ్వనాథం ,అసోసియేట్ అధ్యక్షుడిగా కె. బుచ్చప్ప ఉపాధ్యక్షులుగా ఎస్ .సత్యనారాయణ, ఎం నిర్మల ,జాయింట్ సెక్రటరీగా బీమ్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ మల్లేశం ప్రచార కార్యదర్శిగా బి. కాశీనాథం , జిల్లా కౌన్సిలర్‌గా పీ వీరప్ప చిక్కుర్తి అంబయ్య, అంబటి విశ్వనాథములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మల్లేశం, మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అభివృద్ధికి సభ్యుల సహకారంతో ఎ ల్లవేళలా అండగా ఉండి అభివృద్ధికి కృ షి చేస్తామన్నారు. నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర జిల్లా మండ ల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులకు సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రిటైర్డ్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి టీ.పండరి, కోశాధికారి చింత జనార్దన్‌సంఘంసభ్యులుపాల్గొన్నారు.

## హైకోర్టు స్టే ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

బిఆర్ఎస్ నాయకుడు
నాయిని ఉదయ్ రంజన్ గౌడ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**స్థానిక సంస్థల ఎన్నికలు 22 నెలల నుండి జరపకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడానికి ఒక పథకం ప్రకారం ఇన్ని రోజులు కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు స్టే విధించడం ఒక చెంపపెట్టు లాంటిదని మనోహరాబాద్ మండల్ కూచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రకారం మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించకూడదని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే బీసీల ఓటు బ్యాంకు దండుకోవాలన్న ఉద్దేశంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ తప్పును బిఆర్ఎస్, బిజెపి పార్టీల మీదికి తోస్తుందని వారు పేర్కొన్నారు. రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో మార్పు చేయకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అసాధ్యమని తెలిసినా కూడా ఇన్ని రోజుల నుండి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేసిందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల నుండి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగక ప్రజా ప్రతినిధులు లేక ఎక్కడి గొంగళి అక్కడే అన్న మాదిరిగా గ్రామాలలో పారిశుద్ధం పడక వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్ల మార్చి నెలలో కేంద్రం నుంచి రావాల్సిన దాదాపు 1500 కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి రాకుండా ఆగిపోయింది అన్నారు. ప్రభుత్వానికి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్, రంజన్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శ



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో రాష్ట్ర మాజీ ఎస్సి,ఎస్టి కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజయ్ మృతిచెందటంతో గురువారం మాజీ మంత్రి హరీష్‌రావు ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎర్రోళ్ల విజయ్ కుమార్ మృతదేహానికి మాజీ మంత్రి హరీష్‌రావు పూలమాల వేసినివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. పలువురు బిఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ తండ్రి విజయ్‌కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంట సభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు రాష్ట్ర బ్రేవరిజ్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్, కర్నె ప్రభాకర్, సుదర్శణ్‌రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి, మాణిక్యరెడ్డి, పూజల వెంకటేశ్వర్‌రావు, రాధకిషన్ శర్మ, మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య నిందితులు అరెస్టు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని బ స్వాపూర్‌లో మహిళను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. గజ్వేల్ ఏసిపి నర్సింహులు, సిఐ మహేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బస్వాపూర్ గ్రామంలో ఈ నెల 7న హత్యకు గురైన సాహిన్ బేగం ఇంటిని గురువా రం పరిశీలించి నిందితులు హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, కర్రను స్వాధీనం చేసుకోని మ హిళ హత్యకు పాల్పడిన అదే గ్రామానికి చెందిన యాదవరెడ్డి, అతని భార్య నిర్మల, సోదరుడు రాంరెడ్డిలను ఆదుపులోకి తీసుకోని పలు సేక్షన్ల కింద కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ జె.కృష్ణారెడ్డి తెలిపారు.

## ఆరున్నర కిలోల గంజాయి స్వాధీనం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** అడవిలో కాదు, వారి పొలం దగ్గర కాదు ఏకంగా ఇంటిముందే 6.5 కేజీల గంజాయి మొక్కను అయ్యేంత వరకు ఎవరికి తెలువకుండా గంజాయి మొక్కను పెంచాడు మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి. ఎస్ఐ శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం సాకేత్ కమలేష్ (39) అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో ఒక పెద్ద గంజాయి మొక్కను నాటి పెంచుతున్నాడన్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో వెళ్లి సోదా చేయగా 30 ఇంచుల పొడవైన సుమారు 6.5 కేజీల బరువు గల గంజాయి మొక్క నాటి ఉండడంతో పంచుల సమక్షంలో పంచనామా చేసి ఆ గంజాయి మొక్కను స్వాధీనం చేసుకుని పరారీలో ఉన్న కమలేష్‌పై కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినా, గంజాయి మొక్కలు పెంచినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆపరేషన్ సక్సెస్ పెషెంట్ డెడ్ .. రేవంత్ ఫార్మ్యూలా ఇదే:ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సంగారెడ్డి;**స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్దంగా ఉండాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్య ను కలసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. జెడ్పిటిసి ,ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల్లో పార్టీ పరంగా బలమైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడంతో పాటు జెడ్పిటిసిలను సైతం కైవసం చేసుకోవాలని సూచించారు స్థానిక సంస్థలు నిర్వహించడంలో ఆపరేషన్ సక్సెస్ ఫెషంట్ డెడ్, రేవంత్ రెడ్డి ఫార్ములా ఇదే అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో కంది మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

## అనాథ గిరిజన బాలికను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/సదాశివపేట:** కంది మండలంలోని కోయిల గూడ తండాకు చెందిన బాదావత్ మాలిని 11 సంవత్సరాలు తండ్రి రమేష్ తల్లి శోభ మాలిన పుట్టిన నాలుగు నెలలకు తల్లి చనిపోయింది. నాయనమ్మ లక్ష్మి మాలినిని చూసుకునేది. ఐదు సంవత్సరాల క్రితం నాయనమ్మ చనిపోయింది. తండ్రి ఉన్న లేనట్టే ఆయన మాలిని గురించి పట్టించుకోడు కనీసం కొన్ని నెలల వరకు తండాకు రాడు చుట్టుపక్క వాళ్లు దయ తలచి అన్నం పెడితే ఆ రోజు పూట గడుస్తుంది. లేదంటే పస్తులు ఉండవలసి వస్తుంది. ఏ సమయంలో మాలిని కి ఏమి జరుగుతుందో అని చుట్టు పక్కల వాళ్ళు భయపడుతున్నారు. ముందుగా మాలినికి రక్షణ కల్పించాలి వసతి కల్పించాలి ఆపై చదువు నేర్పించాలి, మాలినికి కనీసం బర్త్ సర్టిపికేట్ లేదు. ఆదార్ కార్డు లేదు. దయచేసి సంబందిత అధికారులు వెంటనే స్పందించి ఏదైనా గురుకుల పాఠశాలలో, కేజీబివీ పాఠశాలలో చేర్పించి ఆమెకు రక్షణ వసతి కల్పించి చదువు నేర్పించాలని రిటైర్డ్ ఉద్యోగి అంజయ్య తెలిపారు.

## బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ ఆదర్శరెడ్డి అరెస్ట్

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :**పటాన్ చెరు చలో బస్ భవన్ కార్యక్రమానికి వెళుతుంటే బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి ని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాం బస్సు చార్జీలను పెంచిన నేపథ్యంలో ప్రజల తరపున బలమైన నిరసన తెలపడానికి బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చిన చలో బస్ భవన్ కార్యక్రమానికి బయలుదేరిన సమయంలో పటాన్చెరు కో ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ కు పోలీసులు అన్యాయంగా హౌస్ అరెస్ట్ చేయడ జరిగింది. ఒక వైపు ఫ్రీ బస్ ప్రయాణం అని చెబుతూ మరో వైపు చార్జీలు పెంచడం ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన భారమని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి పౌరుడికి ఫ్రీడమ్, ఆప్ స్పీచ్, శాంతియుత నిరసన తెలిపే హక్కు ఉందని ఐలాపూర్ మాణిక్ యాదవ్ అన్నారు. ఈ హక్కును కాలరాసి ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించిన కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని ప్రదర్శించిందని ఆయన తెలిపారు.ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయిన ప్రభుత్వం ప్రజల దృష్టి మరిల్చేందుకే ఇలాంటి పెంపులు ,అరెస్టులు చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్, తరిగొప్పుల:** తరిగొప్పుల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జడ్జి విక్రమ్ మాట్లాడుతూ పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. ఎలాంటి సమయాలలోనైనా పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా కాల్ 1098 ఉపయోగించినచో న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి, ఎంఈవో జానకి, భవిత సెంటర్ అడ్వకేట్ దయామని, సుధారాణి, పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసుపై డిఎస్‌పి విచారణ

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పాంబండ గ్రామంలో ఏర్పుల జానకి ఇంది రమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా అడ్డుకోవ డంతో పాటు కులంపేరుతో దూషిస్తూ గొడ్డ ళ్లతో దాడికి ప్రయత్నించిన నాగనోళ్ల మల్లయ్య, దశరథ, భూమయ్య కుటుంబస భ్యులపై బాధితురాలు ఏర్పుల జానకి ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదయ్యాయి. ఎస్సీ, ఎస్టీ కేసులో సాక్షుల నుంచి వివరాలను సేకరించేందుకు గురువారం తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ పాంబండ గ్రామంలో విచారణ చేపట్టారు. బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేప ట్టారు. ఎస్సై మధుకర్‌రెడ్డి, జిల్లా దళిత సంఘాల నాయకులు, సిబ్బంది ఉన్నారు.

## నెక్కొండలో ఈటల రాజేందర్ విజన్ ప్రతి ధ్వనిస్తోంది

ప్రజా పక్షం/నెక్కొండ: బిసిరిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తీసు కున్న నిర్ణయాన్ని కొందరు హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు నాలుగు వారాల అనంతరం తీర్పు ఇస్తామని తెలి పింది. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటెల రాజేం దర్ గత కొద్ది రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశమ య్యాయి. ఈటెల మాట్లాడుతూ.. ఎన్నికల కోసం తొందరపడి ఖర్చు పెట్టొద్దు.. మహారా ష్ట్రలో ఎన్నికల అనంతరం హైకోర్టు ఆ ఎన్ని కలను రద్దుచేసింది. మన రాష్ట్రంలో కూడా న్యాయ ప్రక్రియకు గౌరవం ఇవ్వాలన్నారు. ఇప్పుడు హైకోర్టు తీర్పు నాలుగు వారాల పాటు వాయిదా వేయడంతో ఈటెల చెప్పి మాటలు నిజమైందని ప్రజలు అంటు న్నారు. నెక్కొండ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు రాజకీయ నాయకులు ఈటెల రాజేందర్ చెప్పిందే ఖచ్చితంగా జరి గిందంటూ చర్చించుకుంటున్నారు. కొంత మంది ఈ పిటిషన్‌ను రాజకీయ ప్రయోజ నాల కోసం వేశారని, మరికొందరు ఈటెల చెప్పి మాటలు ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునేనని అంటున్నారు.

## విద్యతోపాటు విలువలు పెంపొందించుకోవాలి

ప్రజా పక్షం/నెక్కొండ: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక విలువలు, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలని మోటివేష నల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. గురువారం నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సంస్కార వికాస శిక్షణలో ఆయన పాల్గొని మాట్లా డుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సామా జిక విలువలు, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలన్నారు. కళాశాల స్థాయిలో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి విద్యపై శ్రద్ధ పెట్టాలన్నారు. గొప్ప శాస్త్రవేత్తల జీవితాలు చదివి స్ఫూర్తి పొందా లని, ఉన్నత ఆలోచనలు చేసి లక్ష్యాన్ని చేరు కునేందుకు దైర్యంతో అలవాట్లు మార్చుకో వాలని తెలిపారు. రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రులు గర్వించేలా తమ విలువలను పెంచుకోవా లని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మాన్ని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియే షన్ హన్మకొండ ఆధ్వర్యంలో నిర్వహిం చారు.

# సిపిఐ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

ప్రజాపక్షం/తొర్రూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసిఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు. ఈ సంద ర్భంగా మహేందర్ మాట్లాడుతూ మండలంలోని అమ్మా పురం రెండు ఎంపిటిసి స్థానాలకు, కంఠాయపాలెం, వెలి కట్ల, హరిపిరాల గ్రామాల ఎంపిటిసిల స్థానాలకు పోటీ చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. తొర్రూరు జెడ్‌పిటిసికి సిపిఐ పార్టీ పక్షాన పోటీ చేయడానికి నిర్ణ యించడం జరిగిందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలి పించి, ప్రశ్నించే గొంతులను ఆదరించాలని కోరారు. పేద ప్రజల పక్షా, శ్రామిక వర్గం, రైతాంగ పక్షాన నిత్యం సమ స్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే ఎర్రజెండా పార్టీగా, సిపిఐపార్టీ మండలంలో పని చేస్తుంద న్నారు. ఈ ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని కోరారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి




ప్రజాపక్షం/తొర్రూరు :విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచు కొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామన ర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని మా టేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి వి ద్యార్థులకు లయన్స్ క్లబ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ రామనర్సయ్య ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించా లన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిం చారు. అనంతరం వరల్డ్ సైట్ డే సందర్భంగా విద్యార్థు లకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్‌రెడ్డి, క్లబ్ ట్రెజ రర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎల్లాగౌడ్, ఉపాధ్యా యులు సంజయ్‌కుమార్, రాజు, లయన్స్ క్లబ్ ప్రతిని ధులు శోభారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజం కోసం కృషి




ప్రజాపక్షం/తొర్రూరు : పొగాకు రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తొర్రూరు మండల వైద్యాధి కారిని డాక్టర్ బి.నందనాదేవి అన్నారు. పొగాకు వల్ల కలిగే అనార్థాలపై వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురు వారం డివిజన్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నందనా దేవి మాట్లాడుతూ పొగాకు, వాటి ఉత్పత్తులను వాడటం వల్ల రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. పొగాకు తాగే వారిలో సాధారణ పౌరుల కన్నా 22రెట్లు ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. దంత వైద్యురాలు మీరాజ్ మాట్లాడుతూ పొగాకును సిగ రేట్ మరేదైనా రూపంలో తీసుకుంటే ప్రమాదకర వ్యాధులు వస్తాయన్నారు. పంటిపై ఎనామిల్ దెబ్బతిన డంతో పాటు నోటిలో పుండ్లు ఏర్పడుతాయని చెప్పారు. యువత, విద్యార్థులు పొగాకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, కానిస్టేబుల్ రవీందర్, ఎంఎల్‌హెచ్‌పి స్రవంతి, ఏఎన్ఎం అనిత, ఆశా శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ సీటు సాధించిన పోలీస్ పిల్లలను అభినందించిన సిపి



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : యంబిబిఎస్ లో సీటు సాధిం చిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభి నందించారు. కొద్ది రోజుల క్రితం యంబిబిఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హోంగార్డ్ బాలకి షన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హోం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వ హణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని, వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యంబిబిఎస్ సీటు సాధిం చడం కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభి నందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభా కర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో హోం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేట పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కృషి



ప్రజాపక్షం/సదాశివపేట:సదాశివపేట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్‌లు అన్నారు. గురు వారం సదాశివపేట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడారు. పట్టణాభివృద్ధికి టియుఎఫ్ ఐడిసి నిధు లతో రూ. పది కోట్లు పనులకు ఈ నెల 7వ టెండర్లు పిలవబడింద న్నారు. బిఆర్ఎస్ అధికారంలో ముఖ్యమంత్రి నిధుల ద్వారా మాజీ మంత్రి హరీష్‌రావు సహకారంతో ఎమ్మెల్యే చింతప్రభాకర్ రూ. 25 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అందు లో మొత్తం 324 పనులకు గాను 208 పనులకు మాత్రమే ప్రభు త్వం రూ. 13 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం పక్షపాతి దోరణి అవలంబించి సదాశివపేట పట్టణ అభివృ ద్ధికి అడ్డుపడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోడూరు అంజయ్య ,అక్బర్ ,హుస్సేన్ ,ఇంద్ర మోహన్, గౌడ్, నాగుల విజయ్ కుమార్, నాగ నాథ్, బరాడి శివ నాసిర్, వాదోని రాజు ,జబ్బార్ దిడిగే నాగేష్, ఫణి, కామేల్ అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాపక్షం/కొడిపల్లి :వరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణ ఎంపిడిఒ శ్రీని వాస్, రైతులకు సూచించారు. గురువారం పిఎసిఎస్ ఆధ్వర్యం లో మండలంలో కొడిపల్లి రైలాపూర్, వెల్మకన్న, ధర్మాసాగర్, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాలలో తహసీల్దార్ కృష్ణ ఎంపిడిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేట్ రకం 23 89 బి గ్రేడ్ 23 69 రూపా యలు అలాగే సన్న రకానికి ప్రభుత్వమందించే 500 అదనపు బోనస్ అందుకోవాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలకు సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఇఒదుర్గా గౌడ్, మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, ఆర్ఐ శ్రీహరి, సిబ్బంది సుధాకర్, అనిల్, అఫ్షర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరాం రెడ్డిపై కేసు నమోదు

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో గల కరీంకుంట శిఖం భూమిని శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి అక్రమంగా కబ్జా చేశారని గతంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ రాహుల్‌రాజ్ కరీంకుంటను సర్వే చేయాలని నర్సాపూర్ ఆర్‌డిఒ మహిపాల్‌రెడ్డిని, తహసీల్దార్ కమలాద్రిని, ఇరి గేషన్ డిఇ బుచ్చిబాబులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో కరీం కుంటను అధికారులు సర్వే నిర్వహించి గ్రామానికి చెందిన చింత ల వెంకటరాంరెడ్డి అక్రమంగా కుంటశిఖ భూమిని కబ్జా చేశారని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు. అక్రమణలపై వెంకటరాంరెడ్డికి పలుమార్లు నీటిపారుదలశాఖ అధికారులు నోటీ సులు అందజేశారని తెలిపారు. గురువారం ఇరిగేషన్‌డిఇ బుచ్చి బాబు ఫిర్యాదు మేరకు శివ్వంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.